విదేశీబాషల డిప్లొమా కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని విదేశీ బాషల డిప్లొమా కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్రెంచ్, జర్మన్ బాషల్లో జూనియర్, సీనియర్ డిప్లమా అభ్యర్థులు తమ పరీక్షా ఫీజును వచ్చే నెల 5లోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని సూచించారు. రూ.300 అపరాధ రుసుముతో పదవ తేదీ వరకు చెల్లించవచ్చని చెప్పారు. ఈ పరీక్షలను ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ (రెండేళ్ల కోర్సు) మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్‌లో బ్యాక్లాగ్, బీఎస్ - ఎంఎస్ (కంప్యూటర్ సైన్స్ - ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం) మొదటి, మూడు, అయిదు, ఏడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 11 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 18 : దేశంలో ఆర్య సమాజ్ స్థాపించిన స్వామి దయానంద సరస్వతి జయంతిని పురస్కరించుకొని సికింద్రాబాద్ మేడిబావి ఆర్య సమాజ్‌లో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆర్య సమాజ్ ప్రెసిడెంట్ రవీందర్, వైస్ ప్రెసిడెంట్ జయరాజ్ ఆర్య, జాయింట్ సెక్రెటరీ భాను ప్రకాశ్, శ్రావణ్, లక్ష్మణ్ నారాయణ, రవీంద్రనాథ్, రాజనర్సింహ, ప్రమోద్ , తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేత

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లాంటి సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదరణ పొందాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని హిమాయత్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తహసీల్దార్ సంధ్యా రాణితో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు ఆడపిల్లల వివాహాలు భారంగా కావద్దని కేసీఆర్ ఈ పథకం తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం లో కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ, డిప్యూటీ తాసీల్దార్ రఘు విష్ణు, బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర ముదిరాజ్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ , కవాడిగూడ డివిజన్ కార్యదర్శి సాయి కృష్ణ, నాయకులు కల్యాణ్ నాయక్, నితిన్, రాజశేఖర్ గౌడ్, ఎస్టీ ప్రేమ్, దేవేందర్ నాయక్, సుధాకర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

క్యాన్సర్ ఫౌండేషన్‌కు రూ.3లక్షల చెక్ అందజేత

క్యాన్సర్ ఫౌండేషన్ నిమిత్తం రూ.3లక్షల చెక్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు, మధుసూదనాచారిలకు అందజేస్తున్న మహేశ్వర్‌రెడ్డి , చిత్రంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్

సిటీబ్యూరో/మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 18(నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు నేతలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. దీంట్లో భాగంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తెలంగాణ జాతిపిత కేసీఆర్ పుట్టినరోజు నేపథ్యంలో నగరంలోని స్పార్ష్ క్యాన్సర్ ఫౌండేషన్‌కు రూ.3లక్షల చెక్‌ను అందించారు. దీనిని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, శాసనమండలి సభ్యులు మధుసూదనాచారి, బండప్రకాశ్‌లకు చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ కారణజన్ముడు, రాష్ట్ర ప్రదాత కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని పలువురుకి సాయం చేయాలనే మంచి మనసుతో ముందుకు వచ్చిన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు పాండుయాదవ్, లోక్‌నాథం, నళినికిరణ్, అనితాప్రభాకర్, శ్యామ్‌కుమార్‌తో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయ్, రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఎర్రవెల్లిలోని ఫామ్ హౌజ్‌లో కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బేవరేజెస్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ , కంటో న్మెంట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల సతీశ్, తదితరులు - మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 18

మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలి..

మంచి వ్యక్తిత్వాన్ని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని హోమియోపతి ఫిజీషియన్ డాక్టర్ శ్రీలత అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కాలేజీలో మంగళవారం సెల్ఫ్ ఎంపైర్మెంట్ ఫర్ సక్సెస్‌పై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యం సులభతరం అవుతుందని అన్నారు. పట్టుదల, ధైర్యం అలవర్చుకోవాలని, సక్సెస్ అనేది మనవెంట ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, ప్రొఫెసర్ విష్ణు ప్రియ, లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. - చిక్కడపల్లి, ఫిబ్రవరి 18

పన్నులు చెల్లించని వ్యాపార సంస్థ సీజ్

ఉప్పల్, ఫిబ్రవరి 18 : ఉప్పల్‌లోని హైదరాబాద్ మార్బుల్స్ వ్యాపార సంస్థను ఉప్పల్ జీహెచ్‌ఎంసీ మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. గత కొంతకాలంగా రూ. 35 లక్షలు బకాయిలు ఉండడంతో నోటీసులు జారీ చేసి, మంగళవారం సీజ్ చేశారు. పన్నులు చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిరువ్యాపారులపై దౌర్జన్యం వద్దు..

మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత

అడ్డగుట్ట, ఫిబ్రవరి 18 : పొట్టకూటి కోసం రోడ్డుపై వ్యాపారాలు నిర్వహించుకునేవారిపై జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, అధికారులు దౌర్జన్యం చేయడం సరికాదని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. మెట్టుగూడ డివిజన్, ఆలుగడ్డ బావి వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన షెడ్లలో వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారిని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు, ఇతర అధికారులు ఖాళీ చేయించేందుకు మంగళవారం అక్కడికి వచ్చారు. విషయం తెలుసుకున్న మెట్టుగూడ కార్పొరేటర్ అక్కడికి వెళ్లి వ్యాపారాలు నిర్వహించుకునే చిరు వ్యాపారస్తులను ఖాళీ చేయించడం సరికాదని అన్నారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు, అధికారులు అత్యుత్సాహంతో వ్యవహరిస్తున్నారని తెలిపారు. రోడ్డుపై పొట్టకూటి కోసం వ్యాపారాలు నిర్వహించుకునే వారిని చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా చిరు వ్యాపారులకు ఇబ్బంది కలిగితే ఊరుకునేది లేదని ఆమె అధికారులను హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిరు వ్యాపారులపై కక్ష్య సాధింపు ధోరణిని అవలంబిస్తుందని అన్నారు. చిరు వ్యాపారులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి అన్ని వర్గాలను హింసిస్తుందని, ఇది ప్రభుత్వ పతనానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల్లో, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఓట్లతోనే ప్రజలు బుద్ధి చెబుతారని ఆమె తెలియజేశారు.

జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సునీత

విభిన్న సంస్కృతుల సమాహారం భాగ్యనగరం

విభిన్న సంస్కృతుల సమాహారం భాగ్యనగరమని వైజ్‌మెన్ అంతర్జాతీయ సేవాసంస్థల జపాన్ దేశ ప్రతినిధి కెయికో తోనేగవా అన్నారు. మంగళవారం వైజ్‌మెన్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్ అంతర్జాతీయ మైత్రి సంస్థ (హైఫా) లు హైదరాబాద్ నగరానికి విచ్చేసిన సందర్భంగా చిక్కడపల్లిలో ఆమెను సన్మానించారు. హైదరాబాద్ వైజ్‌మెన్ అంతర్జాతీయ మండలి పూర్వ సభ్యులు వేమరాజు విజయకుమార్, నిర్వహణ సంస్థ అధ్యక్షురాలు నిష్ఠల సుధామాల, వైఎంసీఏ ప్రతినిధి డాక్టర్ వినయ్ స్వరూప్, ప్రముఖ కవి డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, సభ్యులు బీవీ నారాయణ రావు, కె. చక్రపాణి లు తోనేగవాను సత్కరించారు. కార్యక్రమంలో డా.నండూరి విద్యారణ్య స్వామి, విశ్వనాథ్, హరినాథ్ బాబు, రమాదేవి, విశాలక్ష్మి, మధుమతి కులకర్ణి, లక్ష్మీ మానస పాల్గొన్నారు. - చిక్కడపల్లి, ఫిబ్రవరి 18

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

బొల్లారం, ఫిబ్రవరి 18: సైబర్ నేరాలు, డ్రగ్స్, మహిళల భద్రత, చట్టాలపై తిరుమలగిరి ఆకాశ్ ఇనిస్టిట్యూట్‌లో మంగళవారం సర్కిల్ ఇనిస్పెక్టర్ నాగరాజు పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓఎల్‌ఎక్స్‌లో వాహనాలు, లాటరీ, లోన్స్‌తో పాటు వ్యక్తిగత పిన్ నంబర్లు, ఓటీపీలు అడిగి అడ్డంగా దోచుకుంటున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో ఈ తరహా నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల అనేకమంది విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ కు అలవాటు పడకుండా చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే వీటి ద్వారా అవగాహన పెంచుకోవాలని, చుట్టుపక్కలవారు మోసపోకుండా వారికి వివరించాలని తెలిపారు . ఆడపిల్లలు పనిచేస్తున్న చోట ఈవ్ టీజింగ్, ఫొటో మార్ఫింగ్, బ్లాక్ మెయిలింగ్ నేరాలు జరుగుతున్నాయని.. అలాంటివి జరిగినప్పుడు వెంటనే 100కు డయల్ చేయాలని, షీ టీమ్స్ కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఆంతోనమ్మ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

ప్రేక్షకరంజకంగా శ్రీరామాంజనేయ యుద్ధం ..

ముషీరాబాద్, ఫిబ్రవరి 18: రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో వల్లూరు శ్రీహరిరావు ఆధ్వర్యంలో పౌరాణిక పద్యనాటకోత్సవ ప్రదర్శనలో భాగంగా మంగళవారం త్యాగరాయ గానసభ తాండ్ర సుబ్రహ్మణ్యం రచించిన శ్రీరామాంజనేయ యుద్ధం నాటకం ప్రేక్షకరంజకంగా సాగింది. కళాకారులు వివిధ పాత్రల్లో నాటకాన్ని రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి రచయిత డాక్టర్ ఎంకె.రాము ముఖ్య అతిథిగా హాజరై కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీడీ రాజగోపాల్, లోకం కృష్ణయ్య, సత్యమణిపాల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, కామేశ్వరరావు, రామరాజు, రమాదేవి, కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు



బీఎన్ రెడ్డి వీధిలో పర్యటిస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్, అధికారులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18: గాంధీనగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నెలకొన్న మంచినీటి సమస్యను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ తెలిపారు. గాంధీనగర్ డివిజన్, ఆంధ్రకేఫ్ చౌరస్తా సమీపంలోని బీఎన్ రెడ్డి వీధిలో స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్ మంగళవారం జలమండలి అధికారులతో కలిసి బస్తీలో పర్యటించారు. మంచినీటి లోప్రెషర్ సమస్య వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను అధిగమించేందుకు నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని వాటర్ వర్క్ డీజీఎం కార్తీక్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్‌మేనేజర్ కృష్ణ మోహన్, నాయకులు వినయ్ కుమార్, ఆనంద్ రావు, అరుణ్ కుమార్, జ్ఞానేశ్వర్, స్థానికులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 18: టీఎస్ ఎస్ డీసీఎల్ అజామాబాద్ డివిజన్ శంకర్‌మఠ్, ఫీవర్ హాస్పిటల్, నారాయణగూడ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ నాగశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు శంకర్‌మఠ్, ఫీవర్ హాస్పిటల్ ఫీడర్ల పరిధిలోని శంకర్‌మఠ్, నల్లకుంట, పద్మ కాలనీ, మాతృశ్రీ హై స్కూల్, అమర్ మెటర్నరీ నర్సింగ్ హోమ్, ఫీవర్ హాస్పిటల్ అంజయ్య క్వార్టర్స్, తెలంగాణ యువ మండలి, బర్కత్ పుర పెట్రోల్ బంక్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు ఫీడర్ పరిధిలోని బాగ్ లింగంపల్లి, ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్ , సూర్య నగర్, నెహ్రూ నగర్, అరోరా డిగ్రీ కాలేజ్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

దశలవారీగా సమస్యలు పరిష్కారం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 18 : డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. మంగళవారం స్కైలాబ్ హోటల్ వద్ద డ్రైనేజ్ పైప్ లైన్ పనులను జలమండలి అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బస్తీ, కాలనీల వారీగా నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజా సమస్యల పట్ల సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.

23న ఉచిత వివాహ పరిచయ వేదిక

కాచిగూడ : ఉచిత వివాహ పరిచయ వేదికలను సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రాచారి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాచిగూడ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల విశ్వబ్రాహ్మణ యువతి, యువకుల కోసం ఈ నెల 23న సంఘమిత్ర డిగ్రీ కళాశాల, అంబేద్కర్ జంక్షన్ దగ్గర భూపాలపల్లిలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 వరకు వివాహ పరిచయ వేదికను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9848199744, 9491888266 సంప్రదించాలన్నారు.

రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్‌రావు

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 18: రైల్వే కార్మికుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్‌రావు అన్నారు. రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్‌నిలయం ముందు మంగళవారం యూనియన్ నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ...రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌కు యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్‌రావు, అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శంకర్‌రావు మాట్లాడుతూ...రైల్వేలో ఖాళీలు భర్తీ చేయాలని, రన్నింగ్ స్టాఫ్ డీఏకు అనుగుణంగా అలవెన్స్ పెంచాలని అన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ పెంచి, బ్రిటీష్ కాలంనాటి మ్యానువల్స్ మార్చి ఇంజినీరింగ్ కార్మికులపైన పని భారం తగ్గించాలని తెలిపారు. ఇంజినీరింగ్‌లో పని చేస్తున్న మహిళలకు ఇతర విభాగాల్లోకి బదిలీల అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్, కోశాధికారి సరోజినీ రెడ్డి, ఏజీఎస్‌లు రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, డివిజనల్ సెక్రటరీలు రవీందర్, సంజీవయ్య, బుచ్చిరెడ్డి, కృష్ణ, వరప్రసాద్, ఖాజాబాబా, నర్సింహారెడ్డి, సీసీఎస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి, వైస్ ప్రెసిడెంట్ రాంమోహన్, యుగంధర్, సమ్మయ్య, రాజేందర్, అంజియాదవ్, సాంబ శివుడు, ఎలంధర్, సదానందం, శ్రీనివాస్ యాదవ్, బాలముని, ముకుందం, జానీ, వేద ప్రకాశ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్‌కు వినతిపత్రం అందజేస్తున్న మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్‌రావు, అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్, తదితరులు

ప్రతిబింబాలు కథల సంపుటి ఆవిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం, తదితరులు

ముషీరాబాద్, ఫిబ్రవరి 18: వంశీ ఆర్ట్ థియేటర్స్ లేఖిని రచయిత్రుల వేదిక ఆధ్వర్యంలో కస్తూరి అలివేణి రచించిన ప్రతిబింబాలు కథల సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతిబింబాలు కథల సంపుటిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బైస దేవదాసు, రచయిత్రి శైలజామిత్ర, అత్తలూరి విజయలక్ష్మి, వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు, తెన్నేటి సుధాదేవి, కస్తూరి అలివేణి, శైలజ సుంకరపల్లి , తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కుల గణనలో పాల్గొనాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రెండవ సారి చేపట్టిన కుల గణనలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలు నమోదు చేసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు జయప్రకాశ్ సూచించారు. కుల గణన రెండో విడత సర్వే లో భాగంగా మంగళవారం గాంధీనగర్, జవహర్‌నగర్, తదితర ప్రాంతాల్లో అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఆయన అవగా హన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. బీసీల జనాభాపై స్పష్టమైన సంఖ్య తెలియాలంటే ప్రతి ఒక్కరూ సర్వేపై అవగాహన కలిగి ఉండాలని వెల్లడించారు. కాంగ్రెస్ మహిళా నేత గుర్రం చంద్రకళ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుల గణన అవగాహన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు శ్రీనివాస రెడ్డి, కృష్ణమాచారి, శ్రీనివాస్, ప్రదీప్, ధన్‌రాజ్, నాయకులు గుర్రం శంకర్, జాన్, శ్రీనివాస్, దినేశ్, కృష్ణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వారంలో ఫ్లైఓవర్‌ను ప్రారంభించాలి

అంబర్‌పేట, ఫిబ్రవరి 18 : అంబర్‌పేటలో నిర్మించినఫ్లైఓవర్‌ను వారం రోజుల్లో అధికారులు ప్రారంభించాలని, లేదంటే తామే కొబ్బరి కాయ కొట్టి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంతో ఆరేండ్లుగా ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. ఈ ఫ్లైఓవర్ పై నుంచి వాహనాల రాకపోకలకు అనుమతించాలన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంతరావులు కలిసి రావాలన్నారు.

జానపద కళలు ప్రదర్శించే అవకాశం కల్పించాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18: వృత్తిపోయి, ఉపాధి కోల్పోయి దయనీయ స్థితిలో ఉన్న జానపద వృత్తి కళాకారులకు శివరాత్రి జాగారం సందర్భంగా జానపద కళలు ప్రదర్శించే అవకాశం కల్పించాలని జానపద వృత్తి పరిరక్షణ జాక్ అధ్యక్షుడు మురళీధర్ దేశ్ పాండే కోరారు. ప్రదర్శనలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రూపొందించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని టీపీఎస్కే హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్షణమే తెలంగాణ జానపద అకాడమీని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ..తెలంగాణలో యక్షగాన జానపద కళాకారులపై సమగ్ర సర్వే చేయాలని , రవీంద్రభారతి జానపద కళాకారులకు ప్రదర్శనలకు అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ సెన్సార్ బోర్డు చైర్మన్ వి.రామకృష్ణా రెడ్డి , జానపద మీడియా ఇన్‌చార్జి సుధాకర్ బ్రాహ్మణి, భవానీ, తదితరులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మురళీధర్ దేశ్ పాండే, తదితరులు

కగార్ హత్యాకాండను వ్యతిరేకిద్దాం..

ప్రొఫెసర్ హరగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18: కార్పొరేట్ల కోసం జరుగుతున్న కగార్ హత్యాకాండను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అన్నారు. ఆదివాసులు జీవించే హక్కు ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు. తెలంగాణ పౌర హక్కుల సంఘం హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హక్కులనేత ఆజాం అలీ సంస్మరణ సభ మంగళవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పీఎం రాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, పీఓడబ్ల్యూ సంధ్య , న్యాయవాది రఘునాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. అమరుడు ఆజాం అలీ హక్కుల కోసం ప్రాణాల్ని తృణప్రాణంగా త్యాగం చేశారని గుర్తు చేశారు. ఆదివాసులు ఈ దేశానికి మూలవాసీలు అని అ న్నారు.. నేడు వారి జీవించే హక్కు ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నేడు నిర్బంధం కొనసాగుతుందని తెలిపారు. ఆదివాసీల పోరాటాలు ఇప్పటివి కావని, వారి పోరాటానికి సుదీర్ఘమైన చరిత్ర ఉందన్నారు. పీఓడబ్ల్యూ సంధ్య మాట్లాడుతూ .. నేడు ఆదివాసులపై జరుగుతున్న హత్యాకాండకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

CITATION

IN THE COURT OF HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE & JMFC AT : RAICHUR
O.S.No. 207/2021
B.Ranganath
// Vs //
B.Mallikarjun & Others

To
PROPOSED DEFENDANT NO. 5
Bandi Glady Eunice, D/o. Srikanth B, Aged about 30 Years, Occ: Private Work, R/o. H.No. 10-5-475, Street No. 13, Tukaram Gate, Opp: Meena Hospital, North Lalaguda, Secunderabad, Lalaguda, Hyderabad, Andhra Pradesh-500 017 (Mobile No. 8686475993).

Whereas the plaintiff has filed the above suit for partition and separate possession against the defendants. As such the Proposed Defendant No. 5 is hereby directed to appear before this Hon'ble Court in person or by a Pleader duly instructed on 07-03-2025 at 11.00 O'Clock in the forenoon to show cause against the application, failing wherein the said case/suit will be heard & decided ion merits n accordance with law in your absence by placing you ex-parte.

Given under hand & seal of the Court this 18th day of February 2025.
// By order of the Court //
Sd/- CHIEF MINISTERIAL OFFICER
Pri. Senior Civil Judge Raichur
Through: Sd/- Counsel for Plaintiff
SHARADA PATIL, Advocate